# అట్లతద్దె నోము పూజ విధానం

సకల సుగుణాలు గల వరుడు, సంతానం, సౌభాగ్యంను ప్రసాదించే మహిమ గల రోజు అట్లతద్ది. పంచాంగం ప్రకారం, ప్రతి ఏటా నిజ అశ్వియుజ మాసంలో బహుళ తదియ రోజున వచ్చే పండుగ అట్లతద్దిని హిందువులందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. విజయదశమి తర్వాత వచ్చే ముఖ్యమైన పండుగ అట్లతద్ది.

ముఖ్య విషయాలు:

- అట్లతద్దికి ముందురోజు కాళ్ళు, చేతులకు గోరింటాకు పెట్టుకుంటారు. గుమ్మాలకు తోరణాలు కడతారు.
- తెల్లవారుజామున నిద్ర లేచి, స్నానపానాదులు ముగించి పాలు పోసి వండిన పొట్లకాయ కూర, ముద్దపప్పు, గోంగూర పచ్చడి, పెరుగులతో అన్నం తింటారు. ఆ తర్వాత సాయంత్రం వరకూ ఏమీ తినరు. ఆఖరికి మంచినీళ్ళు కూడా తాగరు.
- అట్లతద్దినాడు పిల్లలు, స్త్రీలు ఉయ్యాల ఊగుతారు. పరవశంగా ఊయల ఊగుతూ 'అట్లతద్దోయ్.. ఆరట్లోయ్.. ముద్దపప్పోయ్.. మూడట్లోయ్...' లాంటి సరదా పాటలు పాడుకుంటారు.
- గౌరీదేవికి కుడుములు, పాలతాలికలు, పులిహోర నైవేద్యంగా సమర్పిస్తారు.
- అట్లతద్ది నోము నోచుకునే ఆడవాళ్ళు 11 మంది ముత్తయిదువలను ఆహ్వానిస్తారు.
- అట్లతద్ది నోము నోచుకునే స్త్రీలతోబాటు వాయనం అందుకునే స్త్రీలు కూడా పగలు ఉపవాసం ఉంటారు.
- పూజలో చేతులకు చేమంతి, తులసిదళం, తమలపాకు మొదలైన పుష్పాలు, పత్రాలతో 11 ముడులు వేసి కట్టిన తోరాలు కట్టుకుంటారు.
- పూజలో కలశం పెడతారు. పసుపుతో గౌరీదేవిని, గణపతిని చేసి ఉంచుతారు.
- ఒక పళ్ళెంలో బియ్యం పోసి, మధ్యమధ్యలో డిప్పలు మాదిరిగా చేసిన కుడుములు ఉంచి, అందులో పసుపు కుంకుమలు వేస్తారు. మధ్యలో పుష్పాలతో అలంకరిస్తారు. దాన్ని కైలాసంగా భావిస్తారు.

- పూజలో లలితా సహస్రనామం, గౌరీ అష్టోత్తరం పూర్తయిన తర్వాత అట్లతద్ది కథ చదువుతారు.
- ఒక్కొక్కరికీ 11 అట్లు చొప్పున పెట్టి, పైన గౌరీదేవివద్ద పెట్టిన కుడుముల్లోంచి ఒక్కొక్కరికి ఒక్కొకటి పెట్టి, తాంబూలంతో వాయనం ఇస్తారు.
- అట్లతద్ది నోములో వాయనం అందుకున్న స్త్రీలు, ఆ అట్లను వాళ్ళు లేదా వారి కుటుంబీకులు మాత్రమే తినాలి. వాయనంలో జాకెటు బట్ట ఇస్తారు. శక్తి ఉన్నవారు చీరలు పెడతారు.
- వాయనం ఇచ్చి పుచ్చుకునేటప్పుడు స్త్రీలు తమ కొంగును ముందుకు తెచ్చి, అందులో వాయనం ఉంచి ఇస్తారు. అందుకునే స్త్రీలు కూడా అంతే.

అట్లతద్దె వ్రతానికి కావలసిన వస్తువులు :
పసుపు, కుంకుమ వాయనమునకు అవసరమైన వస్తువులు. ఎర్రటి రవికె గుడ్డ, గంధము, పూలు, పండ్లు, ఆకులు, వక్కలు, తోరములకు దారము, టెంకాయ, పసుపుతాడు , దీపపు సెమ్మెలు -2, ఐదు వత్తులతో హారతి ఇవ్వడానికి అవసరమైన హారతి పళ్ళెం, గోధుమపిండితో గానీ, పూర్ణంతో గానీ చేసిన ఐదు ప్రమిదలు, కర్పూరం , అగరవత్తులు, బియ్యము,అట్లు, కొబ్బరిచిప్ప ,శనగలు, దీపారాధనకు నెయ్యి మొదలైనవి.

గౌరీని ప్రతిష్టించుకునే విధం :
వ్రతాన్ని ఆచరించే రోజున ఉదయాన్నే లేచి తల స్నానం చేసి,ఇంటిని శుభ్రంగా కడగాలి. పూజగదిలో గానీ, ఇంట్లో వ్రతం చేయదలుచుకున్న ప్రాంతంలో గానీ, ఒక మండపాన్ని ఏర్పాటు చేసుకోవాలి. ఈ మండపం పైన బియ్యపు పిండితో అష్టదళ పద్మములను ముగ్గుగా తీర్చిదిద్దాలి. దానిపైన బియ్యాన్ని పోసి బియ్యం పై ఒక కొబ్బరి చిప్పను ఉంచాలి. దానిమీద జాకెట్ బట్ట ఉంచి, తమలపాకులను పెట్టి, ఆ పైన గౌరీని ప్రతిష్టించుకోవాలి. గౌరీని సాధారణంగా పసుపుతో చేసుకోవటం మంచిది. లేక గౌరీ దేవి ఫొటో ని కూడా పూజించవచ్చు. పూజా పీఠాన్ని ఎవరి శక్తి కొద్దీ వారు అలంకరించు కోవచ్చు. ఈ విధంగా అమ్మవారిని ప్రతిష్టించుకుని వ్రతాన్నిచేసుకోవాలి.

Assured Vedic Pandit Service Providers
WhatsApp: +919912340246
Poojalu.com

అట్లతద్దె గౌరీ వ్రత విధానం :

ఆచమనం:

ఓం కేశవాయ స్వాహా, ఓం నారాయణాయ స్వాహా, ఓం మాధవాయ స్వాహా (అని మూడుసార్లు ఆచమనం చేయాలి)

ఓం గోవిందాయ నమః (నీళ్ళు వదిలి వెయవలెను)

విష్ణవే నమః మధుసూదనాయ నమఃత్రివిక్రమాయ నమఃవామనాయ నమః శ్రీధరాయ నమః

ఋషీకేశాయ నమః పద్మనాభాయ నమః   దామోదరాయ నమః సంకర్షణాయ నమః

వాసుదేవాయ నమః ప్రద్యుమ్నాయ నమః   అనిరుద్ధాయ నమఃపురుషోత్తమాయ నమః

అధోక్షజాయ నమఃనారసింహాయ నమః అచ్యుతాయ నమఃజనార్ధనాయ నమఃఉపేంద్రాయ నమః

హరయే నమః శ్రీ కృష్ణాయ నమః

ఉత్తిష్ఠంతు భూతపిశాచా ఏతే భూమిభారకాః

ఏతేషా మవిరోధేనా బ్రహ్మకర్మ సమారభే ||

(ప్రాణాయామం చేసి అక్షతలు వెనుకకు వేసుకొనవలెను.)ఓం భూః ఓం భువః ఓం సువః ఓం మహః ఓం జనః ఓం తపః ఓం సత్యం ఓం తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ ఓం అపోజ్యోతి రసోమృతం బ్రహ్మ భూర్బువస్సువరోమ్

(కుడిచేతితో ముక్కుపట్టుకొని యీ మంత్రమును ముమ్మారు చెప్పవలెను)

శుక్లాంబరధరం విష్ణుం  శశివర్ణం చతుర్భుజం

ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే

ఓం లక్ష్మినారాయణభ్యయం నమః శ్రీ ఉమామహేశ్వరాభ్యం నమః

శ్రీ వాణిహిరణ్యగర్భాభ్యం నమః శ్రీ శచిపురంధరాభ్యం నమః

శ్రీ అరుంధతివసిష్టాభ్యం నమఃశ్రీ  సీతారామాభ్యం నమః

సర్వేభ్యో దేవేభ్యో నమః   మాతృభ్యో నమః,  పితృభ్యో నమః

ఓం మమోపాత్త దురితక్షయద్వారా శ్రీ మంగళ గౌరీ ప్రీత్యర్థం అద్యబ్రహ్మణః ద్వితీయ పరార్థే శ్వేత వరాహకల్పే వైవస్వత మన్వంతరే కలియుగే ప్రథమపాదే జంబూద్వీపే భరతవర్షే, భరతఖండే మేరోర్ధక్షిణదిగ్భాగే, శ్రీశైలశ్య ఈశాన్య (మీరు ఉన్న దిక్కును చప్పండి) ప్రదేశే కృష్ణ/గంగా/గోదావర్యోర్మధ్యదేశే (మీరు ఉన్న ఊరికి ఉత్తర దక్షినములలో ఉన్న నదుల పేర్లు చెప్పండి) అస్మిన్ వర్తమాన వ్యావహారిక చంద్రమాన (ప్రస్తుత సంవత్సరం) దక్షిణాయనే,శరద్ ఋతవ్, ఆశ్వయుజ మాసే, బహుళ పక్షే , తృతీయాం వాసరహ శుభ తిథౌ, ___వాసరే, శుభనక్షత్రే (ఈరోజ నక్షత్రము) శుభయోగే, శుభకరణే. ఏవంగుణ విశేషణ విషిష్థాయాం, శ్రీమాన్ (మీ గోత్రము) గోత్రస్య (మీ పూర్తి పేరు) నామధేయస్య ధర్మపత్నీ (పేరు) అహం మమోపాత్త దురితక్షయద్వారా యావజ్జీవ సామాంగల్య సిద్ధ్యర్థ పుత్ర, పౌత్ర సంపత్సౌభాగ్య సిద్ధ్యర్థం మమ వివాహ ప్రథమ వర్షాది పంచమ వర్ష పర్యంతరం శ్రీ మహా గౌరీ వ్రతం కరిష్యే. అద్య అట్లతద్దె వ్రత సమయే  శ్రీ మహాగౌరీ దేవతా ముద్దిశ్య శ్రీ మహాగౌరీ దేవతా ప్రీత్యర్థం, సంభవద్భిర్ద్రవ్యై: సంభవితానియమేన ధ్యానవాహనాది షోడశోపచార పూజాం కరిష్యే.

(అక్షతలు నీళ్ళతో పళ్ళెములో వదలవలెను.)

తదంగత్వేన కలశారాధనం కరిష్యే

శ్లో : కలశస్యముఖే విష్ణుః కంఠేరుద్ర స్సమాశ్రితః

మూలే తత్రోస్థితోబ్రహ్మ మధ్యేమాతృగణా స్మృతాః

కుక్షౌ తు సాగరా స్సర్వే సప్తద్వీపా వసుందరా

ఋగ్వేదోథ యజుర్వేద స్సామవేదోహ్యాథర్వణః

అంగైశ్చ సహితాస్సర్వే కలశాంబు సమాశ్రితాః

(కలశపాత్రకు గంధము,కుంకుమబొట్లు పెట్టి పుష్పాక్షతలతో అలంకరింపవలెను. కలశపాత్రపై కుడిఅరచేయినుంచి ఈ క్రిందిమంత్రము చదువవలెను.)

శ్లో : గంగేచ యమునే చైవ గోదావరి సరస్వతి

నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు

ఆయాంతు దేవపూజార్థం – మమ దురితక్షయకారకాః

కలశోదకేన పూజాద్రవ్యాణి దైవమాత్మానంచ సంప్రోక్ష్య
(కలశములోని జలమును పుష్పముతో దేవునిపైనా పూజాద్రవ్యములపైన,తమపైన జల్లుకొనవలెను.తదుపరి పసుపు వినాయకునిపై జలము జల్లుచు ఈ క్రింది మంత్రము చదువవలెను.)
మం : ఓం గణానాంత్వ గణపతిగ్ హవామహే కవింకవీనాముపమశ్రస్తవం
జ్యేష్ఠరాజం బ్రహ్మాణాం బ్రహ్మణస్పత అనశ్శృణ్వన్నూతిభి స్సీదసాదనమ్

శ్రీ మహాగణాధిపతయే నమః ధ్యాయామి,ఆవాహయామి,నవరత్న ఖచిత సింహాసనం సమర్పయామి. శ్రీ మహాగణాధిపతి మీద అక్షతలు, గంధం పువ్వులు వేయవలెను .
ఓం సుముఖాయ నమః,ఏకదంతాయ నమః,కపిలాయ నమః,గజకర్ణికాయ నమః,లంబోదరాయ నమః,వికటాయ నమః,విఘ్నరాజాయ నమః,గణాదిపాయ నమః,ధూమకేతవే నమః,గణాధ్యక్షాయ నమః,ఫాలచంద్రాయ నమః,గజాననాయ నమః,వక్రతుండాయనమః,శూర్పకర్ణాయ నమః,హేరంబాయ నమః,స్కందపూర్వజాయ నమః,ఓం సర్వసిద్ధి ప్రదాయకాయ నమః,మహాగణాదిపతియే నమః నానావిధ పరిమళ పత్ర పుష్పపూజాంసమ్ప్రయామి. మహాగణాదిపత్యేనమః ధూపమాఘ్రాపయామి.

ఓం భూర్భువస్సువః ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ సత్యంత్వర్తేన పరిషించామి అమృతమస్తు అమృతోపస్తరణమసి శ్రీ మహాగణాధిపతయే నమః గుడోపహారం నివేదయామి.

(నీరు నివేదన చుట్టూ చల్లుతూ) సత్యం త్వర్తేన పరిషించామి, అమ్రుతమస్తు అమృతో పస్తరణమసి... ఓం ప్రాణాయ స్వాహా, ఓం అపానాయ స్వాహా, ఓం వ్యానాయ స్వాహా, ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా, ఓం బ్రహ్మణ్యే స్వాహా గూడ సహితఫల నివేదనం సమర్పయామి, మధ్యే మధ్యే పానీయం సమర్పయామి.(నీటిని వదలాలి).

శ్రీ మహాగణాధిపతయే నమ: తాంబూలం సమర్పయామి, తాంబూలానంతరం ఆచమనం సమర్పయామి.
శ్రీ మహాగణాధిపతయే నమ: కర్పూర నీరాజనం సమర్పయామి.
అనేన మాయా చరిత గణపతి అర్చనేన భగవత: సర్వాత్మక: శ్రీ గణపతిర్దేవతా సుప్రీత, సుప్రసన్న వరాదభవతు ! మమ యిష్టకామ్యార్ధ సిద్ధిరస్తు !!

వినాయకునికి నమస్కరించి అక్షతలు తల మీద చల్లుకోవాలి.
ఈ విధంగా మహాగణపతి పూజను ముగించిన అనంతరం అట్లా తద్దె గౌరీ వ్రతాన్ని ప్రారంభించాలి. పూజను ప్రారంభించే ముందు తోరణములను తయారు చేసుకోవాలి.

తోర పూజ :
తెల్లటి దారమును ఐదు పోగులు తీసుకుని దానికి పసుపు రాసుకోవాలి. ఆ దారానికి ఐదు పూలు, ఐదు చోట్ల కట్టి ముడులు వేయాలి. అంటే ఐదు పోగుల దారమును ఉపయోగించి, ఐదు పువ్వులతో ఐదు ముడులతో తోరములను తయారు చేసుకుని, పీఠం వద్ద ఉంచి, పుష్పములు, పసుపు, కుంకుమ, అక్షతలు వేసి, తోరములను పూజించి ఉంచుకోవాలి. ఈ విధంగా తోరములను తయారు చేసుకున్న అనంతరం పూజకు ఉపక్రమించాలి.
అనంతరం మహాగౌరీ గౌరీ పూజ ప్రారంభం – శ్రీ గౌరీ ధ్యానమ్ :

Poojalu.com

పునః సంకల్పం –
పూర్వోక్త ఏవం గుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ మమ మనోవాంఛాఫల సిద్ధ్యర్థం శ్రీ గౌరీ దేవతాముద్దిశ్య శ్రీ గౌరీ దేవతా ప్రీత్యర్థం యావచ్ఛక్తి ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే |

ప్రాణప్రతిష్ఠ –
ఓం అసు॑నీతే॒ పున॑ర॒స్మాసు॒ చక్షు॒:
పున॑: ప్రా॒ణమి॒హ నో”ధేహి॒ భోగ”మ్ |

జ్యోక్పశ్యేమ సూర్యముచ్చర”న్త
మనుమతే మృడయా” నః స్వస్తి ||
అమృతం వై ప్రాణా అమృతమాపః
ప్రాణానేవ యథాస్థానముపహ్వయతే ||
శ్రీమహాగౌరీం సాంగం సాయుధం సవాహనం సశక్తి పతిపుత్ర పరివార సమేతం శ్రీమహాగౌరీ
దేవతాం ఆవాహయామి స్థాపయామి పూజయామి |
స్థిరో భవ వరదో భవ సుప్రసన్నో భవ స్థిరాసనం కురు |

ధ్యానం –

ఓంకారపంజరశుకీం ఉపనిషదుద్యానకేలి కలకంఠీమ్ |
ఆగమ విపిన మయూరీం ఆర్యాం అంతర్విభావయేద్గౌరీమ్ ||
నమో దేవ్యై మహాదేవ్యై శివాయై సతతం నమః |
నమః ప్రకృత్యై భద్రాయై నియతాః ప్రణతాః స్మృతామ్ ||
గౌరీ పద్మా శచీ మేధా సావిత్రీ విజయా జయా |
దేవసేనా స్వధా స్వాహా మాతరో లోకమాతరః |
ధృతిః పుష్టిస్తథా తుష్టిరాత్మనః కులదేవతా |
బ్రాహ్మీ మాహేశ్వరీ చైవ కౌమారీ వైష్ణవీ తథా |
వారాహీ చైవ చేంద్రాణి చాముండా సప్తమాతరః ||
శ్రీ మహాగౌరీ దేవతాయై నమః ధ్యాయామి |

ఆవాహనం –

హేమాద్రితనయాం దేవీం వరదాం శంకరప్రియామ్ |
లంబోదరస్య జననీం గౌరీమావాహయామ్యహమ్ ||
శ్రీ మహాగౌరీ దేవతాయై నమః ఆవాహయామి |

ఆసనం –

భవాని త్వం మహాదేవి సర్వసౌభాగ్యదాయినీ |
అనేకరత్నసంయుక్తమాసనం ప్రతిగృహ్యతామ్ ||
శ్రీ మహాగౌరీ దేవతాయై నమః నవరత్నఖచిత స్వర్ణసింహాసనం సమర్పయామి |

పాద్యం –
సుచారుశీతలం దివ్యం నానాగంధసువాసితమ్ |
పాద్యం గృహాణ దేవేశి మహాగౌరీ నమోఽస్తు తే ||
శ్రీ మహాగౌరీ దేవతాయై నమః పాదయోః పాద్యం సమర్పయామి |

అర్ఘ్యం –
శ్రీపార్వతి మహాభాగే శంకరప్రియవాదిని |
అర్ఘ్యం గృహాణ కళ్యాణి భర్త్రాసహపతివ్రతే ||
శ్రీ మహాగౌరీ దేవతాయై నమః హస్తయోః అర్ఘ్యం సమర్పయామి |

ఆచమనం –
గంగాతోయం సమానీతం సువర్ణకలశే స్థితమ్ |
ఆచమ్యతాం మహాభాగే రుద్రేణ సహితేఽనఘే ||
శ్రీ మహాగౌరీ దేవతాయై నమః ముఖే ఆచమనీయం సమర్పయామి |

మధుపర్కం –
కాంస్యే కాంస్యేన పిహితో దధిమధ్వాజ్యసంయుతః |
మధుపర్కో మయానీతః పూజార్థం ప్రతిగృహ్యతామ్ |
శ్రీ మహాగౌరీ దేవతాయై నమః మధుపర్కం సమర్పయామి |

పంచామృతస్నానం –
పంచామృతం మయానీతం పయోదధిఘృతం మధు |

శర్కరయా సమాయుక్తం స్నానార్థం ప్రతిగృహ్యతామ్ |
శ్రీ మహాగౌరీ దేవతాయై నమః పంచామృతస్నానం సమర్పయామి |

శుద్ధోదక స్నానం –
గంగా సరస్వతీ రేవా కావేరీ నర్మదా జలైః |
స్నాపితాసి మయా దేవి తథా శాంతం కురుష్వ మే |
శ్రీ మహాగౌరీ దేవతాయై నమః స్నానం సమర్పయామి |
స్నానానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి |

వస్త్రం –
పట్టయుగ్మం మయా దత్తం కంచుకేన సమన్వితమ్ |
పరిధేహి కృపాం కృత్వా మాతర్దుర్గార్తినాశినీ |
శ్రీ మహాగౌరీ దేవతాయై నమః వస్త్రయుగ్మం సమర్పయామి |

సౌభాగ్య సూత్రం –
సౌభాగ్య సూత్రం వరదే సువర్ణమణిసంయుతమ్ |
కంఠే బధ్నామి దేవేశి సౌభాగ్యం దేహి మే సదా |
శ్రీ మహాగౌరీ దేవతాయై నమః సౌభాగ్య సూత్రం సమర్పయామి |

గంధం –
శ్రీఖండం చందనం దివ్యం గంధాఢ్యం సుమనోహరమ్ |
విలేపనం సురశ్రేష్ఠే చందనం ప్రతిగృహ్యతామ్ |
శ్రీ మహాగౌరీ దేవతాయై నమః శ్రీగంధం సమర్పయామి |

అక్షతాన్ –
అక్షతాన్ ధవళాకారాన్ శాలీయాన్ తండులాన్ శుభాన్ |

Poojalu.com

అక్షతాని మయా దత్తం ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్ |
శ్రీ మహాగౌరీ దేవతాయై నమః అక్షతాన్ సమర్పయామి |

హరిద్రాచూర్ణం –
హరిద్రారంజితే దేవి సుఖసౌభాగ్యదాయిని |
తస్మాత్ త్వాం పూజయామ్యత్ర సుఖం శాంతిం ప్రయచ్ఛ మే |
శ్రీ మహాగౌరీ దేవతాయై నమః హరిద్రా చూర్ణం సమర్పయామి |

కుంకుమ విలేపనం –
కుంకుమం కామదం దివ్యం కామినీకామసంభవమ్ |
కుంకుమేనార్చితా దేవీ కుంకుమం ప్రతిగృహ్యతామ్ |
శ్రీ మహాగౌరీ దేవతాయై నమః కుంకుమ విలేపనం సమర్పయామి |

సిందూరం –
సిందూరమరుణాభాసం జపాకుసుమసన్నిభమ్ |
అర్పితం తే మయా భక్త్యా ప్రసీద పరమేశ్వరి |
శ్రీ మహాగౌరీ దేవతాయై నమః సిందూరం సమర్పయామి |

కజ్జలం –
చక్షుర్భ్యాం కజ్జలం రమ్యం సుభగే శాంతికారకమ్ |
కర్పూరజ్యోతిసముత్పన్నం గృహాణ జగదంబికే |
శ్రీ మహాగౌరీ దేవతాయై నమః నేత్రాయోః కజ్జలం సమర్పయామి |

ఆభూషణం –
హారకంకణకేయూరమేఖలాకుండలాదిభిః |
రత్నాఢ్యం హీరకోపేతం భూషణం ప్రతిగృహ్యతామ్ |

శ్రీ మహాగౌరీ దేవతాయై నమః నానావిధ ఆభూషణాని సమర్పయామి |

పుష్పాణి –
మాల్యాది చ సుగంధీని మాలత్యాదీని చాంబికే |
మయాహృతాని పుష్పాణి ప్రతిగృహ్ణీష్వ శాంకరీ |

మహా గౌరి అష్టోత్తరం:

ఓం గౌర్యై నమః
ఓం గణేశజనన్యై నమః
ఓం గుహాంబికాయై నమః
ఓం జగన్నేత్రే నమః
ఓం గిరితనూభవాయై నమః
ఓం వీరభద్రప్రసవే నమః
ఓం విశ్వవ్యాపిణ్యై నమః
ఓం విశ్వరూపిణ్యై నమః
ఓం అష్టమూర్త్యాత్మికాయై నమః
ఓం అష్టదారిద్ర్యశమన్యై నమః 10
ఓం శివాయై నమః
ఓం శాంభవ్యై నమః
ఓం శాంకర్యై నమః
ఓం బాలాయై నమః
ఓం భవాన్యై నమః
ఓం హెమవత్యై నమః
ఓం పార్వత్యై నమః
ఓం కాత్యాయన్యై నమః

ఓం మాంగల్యధాయిన్యై నమః

ఓం సర్వమంగళాయై నమః 20

ఓం మంజుభాషిణ్యై నమః

ఓం మహేశ్వర్యై నమః

ఓం మహామాయాయై నమః

ఓం మంత్రారాధ్యాయై నమః

ఓం మహాబలాయై నమః

ఓం సత్యై నమః

ఓం సర్వమయై నమః

ఓం సౌభాగ్యదాయై నమః

ఓం కామకలనాయై నమః

ఓం కాంక్షితార్ధప్రదాయై నమః 30

ఓం చంద్రార్కయుత తాటంకాయై నమః

ఓం చిదంబరశరీరిణ్యై నమః

ఓం శ్రీ చక్రవాసిన్యై నమః

ఓం దేవ్యై నమః

ఓం కామేశ్వరపత్న్యై నమః

ఓం పాపనాశిన్యై నమః

ఓం నరాయణాంశజాయై నమః

ఓం నిత్యాయై నమః

ఓం నిర్మలాయై నమః

ఓం అంబికాయై నమః 40

ఓం హిమాద్రిజాయై నమః

ఓం వేదాంతలక్షణాయై నమః

ఓం కర్మబ్రహ్మమయై నమః

ఓం గంగాధరకుటుంబిన్యై నమః

ఓం మృడాయై నమః

ఓం మునిసంసేవ్యాయై నమః

ఓం మాలిన్యై నమః

ఓం మేనకాత్మజాయై నమః

ఓం కుమార్యై నమః

ఓం కన్యకాయై నమః 50

ఓం దుర్గాయై నమః

ఓం కలిదోషవిఘ్నాతిన్యై నమః

ఓం కమలాయై నమః

ఓం మురారిప్రియార్ధాంగ్యై నమః

ఓం పుత్రపౌత్రవరప్రదాయై నమః

ఓం పుణ్యాయై నమః

ఓం కృపాపూర్ణాయై నమః

ఓం కల్యాణ్యై నమః

ఓం కమలాయై నమః

ఓం అచింత్యాయై నమః 60

ఓం త్రిపురాయై నమః

ఓం త్రిగుణాంబికాయై నమః

ఓం పురుషార్థప్రదాయై నమః

ఓం సత్యధర్మరతాయై నమః

ఓం సర్వరక్షిణ్యై నమః

ఓం శశాంకరూపిణ్యై నమః

ఓం సరస్వత్యై నమః

ఓం విరజాయై నమః

ఓం స్వాహాయ్యై నమః

ఓం స్వధాయై నమః 70

ఓం ప్రత్యంగిరాంబికాయైనమః

ఓం ఆర్యాయై నమః

ఓం దాక్షాయిణ్యై నమః

ఓం దీక్షాయై నమః

ఓం సర్వవస్తూత్తమోత్తమాయై నమః

ఓం శివాభినామధేయాయై నమః

ఓం శ్రీవిద్యాయై నమః

ఓం ప్రణవార్ధస్వరూపిణ్యై నమః

ఓం హ్రీంకార్యై నమః

ఓం నాదరూపాయై నమః 80

ఓం సుందర్యై నమః

ఓం షోడాశాక్షరదీపికాయై నమః

ఓం మహాగౌర్యై నమః

ఓం శ్యామలాయై నమః

ఓం చండ్యై నమః

ఓం భగమాళిన్యై నమః

ఓం భగళాయై నమః

ఓం మాతృకాయై నమః

ఓం శూలిన్యై నమః

ఓం అమలాయై నమః 90

ఓం అన్నపూర్ణాయై నమః

ఓం అఖిలాగమసంస్తుతాయై నమః

ఓం అంబాయై నమః

ఓం భానుకోటిసముద్యతాయై నమః

ఓం వరాయై నమః

ఓం శీతాంశుకృతశేఖరాయై నమః

Assured Vedic Pandit Service Providers
WhatsApp: +919912340246
Poojalu.com

ఓం సర్వకాలసుమంగళ్యై నమః
ఓం సోమశేఖర్యై నమః
ఓం సుఖసచ్చిత్సుధారసాయై నమః
ఓం బాలారాధిత భూతిదాయై నమః **100**
ఓం హిరణ్యాయై నమః
ఓం హరిద్రాకుంకుమారాధ్యాయై నమః
ఓం సర్వభోగప్రదాయై నమః
ఓం మార్కండేయవర ప్రదాయై నమః
ఓం అమరసంసేవ్యాయై నమః
ఓం అమరైశ్వర్యై నమః
ఓం సూక్ష్మాయై నమః
ఓం భద్రదాయిన్యై నమః **108**

శ్రీ మహాగౌరీ దేవతాయై నమః నానావిధ పరిమళ పత్రపుష్పాణి సమర్పయామి |

ధూపం –
వనస్పతిరసోద్భూతో గంధాఢ్యో గంధ ఉత్తమః |
ఆఘ్రేయః సర్వదేవానాం ధూపోఽయం ప్రతిగృహ్యతామ్ |
శ్రీ మహాగౌరీ దేవతాయై నమః ధూపమాఘ్రాపయామి |

దీపం –
శ్వేతార్ద్రవర్తి సంయుక్తం గోఘృతేన సమన్వితమ్ |
దీపం గృహాణ శర్వాణి భక్తానాం జ్ఞానదాయిని |
శ్రీ మహాగౌరీ దేవతాయై నమః దీపం దర్శయామి |
ధూపదీపానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి |

నైవేద్యం –

అన్నం చతుర్విధం స్వాదు రసైః షడ్భిః సమన్వితమ్ |

మయా నివేదితం తుభ్యం నైవేద్యం ప్రతిగృహ్యతామ్ |

శ్రీ మహాగౌరీ దేవతాయై నమః నైవేద్యం సమర్పయామి |

ఓం భూర్భువస్సువః | తత్సవితుర్వరే”ణ్యమ్ |

భర్గో దేవస్య ధీమహి |

ధియో యోనః ప్రచోదయా”త్ ||

సత్యం త్వా ఋతేన పరిషించామి

(సాయంకాలే – ఋతం త్వా సత్యేన పరిషించామి)

అమృతమస్తు | అమృతోపస్తరణమసి |

ఓం ప్రాణాయ స్వాహా” | ఓం అపానాయ స్వాహా” |

ఓం వ్యానాయ స్వాహా” | ఓం ఉదానాయ స్వాహా” |

ఓం సమానాయ స్వాహా” |

మధ్యే మధ్యే పానీయం సమర్పయామి |

అమృతాపిధానమసి | ఉత్తరాపోశనం సమర్పయామి |

హస్తౌ ప్రక్షాళయామి | పాదౌ ప్రక్షాళయామి |

శుద్ధాచమనీయం సమర్పయామి |

ఋతుఫలం –

ఇదం ఫలం మయా దేవి స్థాపితం పురతస్తవ |

తేన మే సఫలావాప్తిర్భవేజ్జన్మని జన్మని |

శ్రీ మహాగౌరీ దేవతాయై నమః ఋతుఫలాని సమర్పయామి |

తాంబూలం –

పూగీఫలం మహద్దివ్యం నాగవల్లీదళైర్యుతమ్ |

ఏలాలవంగసంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్ |

శ్రీ మహాగౌరీ దేవతాయై నమః తాంబూలం సమర్పయామి |

దక్షిణా –

హిరణ్యగర్భ గర్భస్థం హేమబీజం విభావసోః |

అనంతపుణ్యఫలదమతశ్శాంతిం ప్రయచ్ఛ మే |

శ్రీ మహాగౌరీ దేవతాయై నమః సువర్ణపుష్ప దక్షిణాదీన్ సమర్పయామి |

నీరాజనం –

కదళీగర్భసంభూతం కర్పూరం తు ప్రదీపితమ్ |

ఆరార్తికమహం కుర్వే పశ్యమాం వరదా భవ |

శ్రీ మహాగౌరీ దేవతాయై నమః దివ్యకర్పూర మంగళ నీరాజనం సమర్పయామి |

ఆచమనీయం సమర్పయామి | నమస్కరోమి |

మంత్రపుష్పం –

పుష్పాంజలి గృహాణేదమిష్టసౌభాగ్యదాయిని |

శృతి స్మృతిపురాణాది సర్వవిద్యా స్వరూపిణి |

శ్రీ మహాగౌరీ దేవతాయై నమః మంత్రపుష్పాంజలిం సమర్పయామి |

ప్రదక్షిణా –

యాని కాని చ పాపాని జన్మాంతరకృతాని చ |

తాని తాని వినశ్యంతి ప్రదక్షిణ పదే పదే ||

పాపోఽహం పాపకర్మాఽహం పాపాత్మా పాపసంభవః |

త్రాహి మాం కృపయా దేవి శరణాగతవత్సలే ||

అన్యథా శరణం నాసి త్వమేవ శరణం మమ |

తస్మాత్కారుణ్యభావేన రక్ష రక్ష మహేశ్వరీ ||

శ్రీ మహాగౌరీ దేవతాయై నమః ఆత్మప్రదక్షిణ త్రయం సమర్పయామి |

నమస్కారం –

యా దేవీ సర్వభూతేషు మాతృరూపేణ సంస్థితా |

నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమో నమః ||

శ్రీ మహాగౌరీ దేవతాయై నమః నమస్కారాన్ సమర్పయామి |

క్షమా యాచనా –

ఆవాహనం న జానామి న జానామి విసర్జనమ్ |

పూజావిధిం న జానామి క్షమస్వ పరమేశ్వరి ||

సాధువాఽసాధువా కర్మ యద్యదాచరితం మయా |

తత్సర్వం కృపయా దేవి గృహాణారాధనం మమ ||

జ్ఞానతోఽజ్ఞానతో వాఽపి యన్మయాఽఽచరితం శివే |

తవ కృత్యమితి జ్ఞాత్వా క్షమస్వ పరమేశ్వరి ||

అపరాధసహస్రాణి క్రియంతేఽహర్నిశం మయా |

దసోఽయమితి మాం మత్వా క్షమస్వ పరమేశ్వరి ||

శ్రీ మహాగౌరీ దేవతాయై నమః క్షమాయాచనాం సమర్పయామి |

Poojalu.com

ప్రసన్నార్ఘ్యం –

హిమవద్భూధరసుతే గౌరి చంద్రవరాననే |

గృహాణార్ఘ్యం మయాదత్తం సంపద్గౌరి నమోఽస్తు తే ||

శ్రీ మహాగౌరీ దేవతాయై నమః కుంకుమపుష్పాక్షత సహిత ప్రసన్నార్ఘ్యం సమర్పయామి |

ప్రార్థనా –

సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థసాధికే |

శరణ్యే త్ర్యంబకే గౌరి నారాయణి నమోఽస్తు తే ||

పుత్రాన్ దేహి ధనం దేహి సౌభాగ్యం దేహి సువ్రతే |

అన్యాంశ్చ సర్వకామాంశ్చ దేహి దేవి నమోఽస్తు తే ||
ప్రాతః ప్రభృతి సాయాంతం సాయాది ప్రాతరం తతః |
యత్కరోమి జగద్యోనే తదస్తు తవపూజనమ్ ||
శ్రీ మహాగౌరీ దేవతాయై నమః ప్రార్థనం సమర్పయామి |

తోరగ్రంధి పూజ:

కమలాయై నమః | ప్రథమ గంథిం పూజయామి |
రమాయై నమః | ద్వితీయ గ్రంథిం పూజయామి |
లోకమాత్రే నమః | తృతీయ గ్రంథిం పూజయామి |
విశ్వజనన్యై నమః | చతుర్థ గ్రంథిం పూజయామి |
మహాలక్ష్మై నమః | పంచమ గ్రంథిం పూజయామి |
క్షీరాబ్ధితనయాయై నమః | షష్ఠ గ్రంథిం పూజయామి |
విశ్వసాక్షిణ్యై నమః | సప్తమ గ్రంథిం పూజయామి |
చంద్రసోదర్యై నమః | అష్టమ గ్రంథిం పూజయామి |
హరివల్లభాయై నమః | నవమ గ్రంథిం పూజయామి |

తోరబంధన మంత్రం:

బధ్నామి దక్షిణేహస్తే నవసూత్రం శుభప్రదం |
పుత్ర పౌత్రాభి వృద్ధిం చ సౌభాగ్యం దేహి మే రమే ||

అట్లతద్ది కథ:

పూర్వం రాజుల పాలన జరుగుతూ ఉండేది. అలా ఉంటున్న కాలంలో ఒక రాజకుమార్తే, మంత్రి కుమార్తె, సైన్యాధిపతి కుమార్తె, పూజారి కుమార్తె అందరూ కలిసిమెలిసి స్నేహితులుగా ఉండేవారు. వారు ప్రతి రోజ ఆటలు ఆడుకుంటూ, పాటలు పాడుకుంటూ సంతోషంగా ఉండేవారు. అప్పుడు అట్లతద్ది వచ్చింది.రాత్రి సమయంలో చంద్రుడు రాగానే పూజ చేయడం కోసం అన్ని సిద్ధం చేసుకుంటారు. పెద్దవారు అమ్మవారిని నైవేద్యంగా సమర్పించడం కోసం అట్లు

వేస్తూ ఉంటారు. ఆ సమయంలో రాజు కూతురు రాజకుమారి ఆకలితో నిరసించి కళ్ళు తిరిగి పడిపోతుంది. అది చూసిన రాజు కొడుకు యువరాజు తన చెల్లెలి ఆకలి తీర్చడం కోసం ఒక ఉపాయాన్ని ఆలోచించి, అద్దంలో తెల్లని వస్తువు ప్రతిబింబం పడేలా చేసి, చంద్రుడు వచ్చాడు, ఇక నీవు ఉపవాస దీక్షను విరమించి శక్తి కోసం పండ్లు తిని, విశ్రాంతి తీసుకోమని చెబుతాడు.

అన్న మాటను గౌరవించిన తన చెల్లెలు భోజనం చేసి పూజ చేసుకుంది. అయితే ఈ రోజున చంద్రుని చూసి ఉమాదేవి పూజ చేసుకొని భుజించాలి. అందుకే ఈ వ్రతానికి చంద్రోదయ ఉమా వ్రతం అనే పేరు వచ్చింది. చంద్రుని చూసిన తర్వాత ఉమాదేవి పూజ చేసుకోని భుజించాలి. ఇది ఈ వ్రత నియమం. కానీ రాజకుమారి తన అన్న మాటలు నమ్మి వ్రతాన్ని భంగం చేసుకుంది. ఇది జరిగిన కొన్ని రోజుల తర్వాత రాజకుమారికి ఘనంగా వివాహం అయింది. అయితే రాజ్యంలోని కొందరు రాజుకు లేనివి, ఉన్నవి కల్పించి చెప్పి రాజకుమారికి ఒక ముసలి వాడితో ఇచ్చి వివాహం చేశారు. ఈ విధంగా జరిగినందుకు రాజకుమారి ఎంతగానో ఆవేదన చెందింది. చంద్రోదయ ఉమావ్రతం చేస్తే మంచి భర్త రావాలి కదా! ఇలా ఎందుకు జరిగిందని? ఆలోచిస్తూ, బాధపడుతూ, దేవత మూర్తి అయిన పార్వతీ, పరమేశ్వరులను భక్తితో వేడుకుంటుంది.

అప్పుడు వారు ప్రత్యక్షమై తన అన్న తన మీద ప్రేమతో చేసిన పని గురించి చెప్పి ఆ తర్వాత రోజు అశ్వయుజ బహుళ తదియ ఉన్నది. ఆ రోజున చంద్రోదయ ఉమా వ్రతం చేసి, గౌరీమాతను భక్తిశ్రద్ధలతో వేడుకో నీ సమస్య తొలగిపోతుందని చెప్పి వారు మాయమయ్యారు. అప్పుడు రాజకుమారి ఎప్పటిలాగే పూజ చేసుకుని అక్షింతలు తెచ్చి భర్త పై వేయగానే తన భర్త రూపం మారి పూర్వ వైభవానికి వచ్చి యవ్వనంగా మారిపోతాడు. అందువలన అవివాహితులు ఈ వ్రతం చేయడం వల్ల కోరుకున్న భర్త లభిస్తాడు. పెళ్లయిన వారు సకల సౌభాగ్యాలతో ఉంటారు అని మన పెద్దలు ఈ కథను చెబుతారు.సృష్టికి, స్థితిగతులకు, లయలకు కారణమైన బ్రహ్మ, విష్ణు, పరమేశ్వరులను త్రిమూర్తులు అంటారు. వీరి భార్యలైన సరస్వతీ, లక్ష్మి,పార్వతులకు నెల మొత్తం ఎంతో ప్రీతిగా భక్తిశ్రద్ధలతో పూజలు చేసేది అశ్వయుజ మాసం. అందువల్ల ఈ అట్లతద్ది పండుగను చేస్తారు. అమ్మవారికి ఆటపాటలు అంటే ఎంతో ఇష్టం. కనుక

యుక్త వయసుకు రాని ఆడపిల్లలు ఆడిన, పాడిన వాళ్లంతా అమ్మవారిని సేవిస్తున్నట్టే అని పురాణాలు చెబుతున్నాయి.

వాయన విధిః |
ఏవం సంపూజ్య కళ్యాణీం మహా గౌరీమ్ స్వశక్తతః |
దాతవ్యం ద్వాదశాపూపం వాయనం హి ద్విజాతయే ||

వాయనం ఇస్తున్నప్పుడు చెప్పవలసిన మాటలు:
'ఇస్తినమ్మ వాయనం'
'పుచ్చుకుంటినమ్మ వాయనం'
'ముమ్మాటికీ ఇస్తినమ్మ వాయనం'
'ముమ్మాటికీ పుచ్చుకుంటినమ్మ వాయనం'
'నా చేతి వాయనం తీసుకుంటున్నది ఎవరు'
'నేను గౌరి పార్వతి'
'అడిగితినమ్మ వరం'
'ఇస్తినమ్మ వరం'

Poojalu.com

వాయనదానమంత్రం |
ఇందిరా ప్రతిగృహ్ణాతు ఇందిరాయై దదాతి చ |
ఇందిరా తారకోభాభ్యాం ఇందిరాయై నమో నమః ||

పునః పూజా –
ఛత్రం ఆచ్ఛాదయామి | చామరైర్వీజయామి |
దర్పణం దర్శయామి | గీతం శ్రావయామి |
నృత్యం దర్శయామి | వాద్యం ఘోషయామి |
ఆందోళికామారోపయామి | అశ్వానారోపయామి |

గజానారోపయామి |

సమస్త రాజోపచార దేవోపచార భక్త్యుపచార శక్త్యుపచార పూజాం సమర్పయామి |

సమర్పణం –

మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం సురేశ్వరి |

యత్పూజితం మయా దేవి పరిపూర్ణం తదస్తు మే ||

అనయా ధ్యానావహనాది షోడశోపచార పూజయా భగవతీ సర్వదేవాత్మికా శ్రీమహాగౌరీ సుప్రీతా సుప్రసన్నా వరదా భవతు ||

ఉద్వాసనం –

యాంతుదేవగణాః సర్వే పూజామాదాయ మామకీమ్ |

ఇష్టకామసమృద్ధ్యర్థం పునరాగమనాయ చ ||

శ్రీమహాగౌరీం యథాస్థానముద్వాసయామి |

శోభనార్థం పునరాగమనాయ చ ||

సర్వం శ్రీమహాగౌరీ దేవతా చరణారవిందార్పణమస్తు |

Poojalu.com

Assured Vedic Pandit Service Providers
WhatsApp: +919912340246
online-pdf-no-copy.com
Poojalu.com